ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 13.06.2024 సమయం:07:05 గంటలు

ముఖ్యాంశాలు

1. కువైట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పలువురు భారతీయులు మృతి చెందిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు.

2. జీ 7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఇటలీలోని అపులియా పర్యటనకు వెళతారు.

3. అరుణాచల్ ప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రిగా పేమాఖండు ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తారు.

4. న్యూయార్క్ లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ క్రికెట్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో అమెరికాపై విజయం సాధించింది.

**PM KUWAIT FIRE**

కువైట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పలువురు భారతీయులు మృతి చెంద డం, మరికొంత మంది గాయపడిన ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. నిన్న న్యూఢిల్లీలోని తన నివాసంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రధానమంత్రి... మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ప్రధాని ఆదేశించారు. సహాయక చర్యలను పర్యవేక్షించడానికి , మృత దేహాలను త్వరగా స్వదేశానికి తీ సుకురావడానికి వెంటనే కువైట్‌కు వెళ్లాలని ఆయన విదేశాంగ శాఖ

సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్‌ను ఆదేశించారు. మరణించిన భారతీయ కుటుంబాలకు ప్రధానమంత్రి సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రధానమంత్రి ప్రకటించారు. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ , విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్, ప్రధానమంత్రి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ మిశ్రా , జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాట్రా, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

NSD

## PM ITALY VISIT

రేపు జీ 7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఇటలీలోని అపులియా పర్యటనకు బయలుదేర తారు. న్యూఢిల్లీలో మీడియాతో విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాట్రా మాట్లాడుతూ ... భారత్ కు ఆదరణ పూర్వక ఆహ్వానం అందింది . వరుసగా మూడోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధానమంత్రి చేస్తున్న తొలి విదేశీ పర్యటన ఇదే. భారత్‌తో పాటు గ్లోబల్ సౌత్‌కు కూడా ముఖ్యమైన అంశాలపై జి 7 సదస్సుకు హాజరైన ఇతర ప్రపంచ నాయకులతో చర్చలు జరిపేందుకు కూడా ఈ పర్యటన అవకాశంగా ఉంటుందని ఆయన అన్నారు. G7 గ్రూప్ 1973 ఇంధన సంక్షోభానికి ప్రతిస్పందనగా ఆర్థిక , ఆర్థిక సహకారానికి వేదికగా స్థాపించబడింది. ఈ గ్రూప్ లో అమెరికా, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా, బ్రిటన్ దేశాలు సభ్యులుగా ఉన్నాయి. జి7 సమ్మిట్‌లో భారత్ పాల్గొనడం ఇది 11వది కాగా, ఈ సదస్సులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వరుసగా ఐదోసారి పాల్గొం టున్నారు. ఈ సెషన్‌లో , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , ఇంధనం, ఆఫ్రికా, మెడిటరేనియన్ సముద్రం పై అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తారు. స దస్సు సందర్భంగా, ప్రధానమంత్రి G7 దేశాల నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వ హిస్తారు. ఇటలీ ప్రధా నమంత్రి జార్జియా మెలోనితో మోదీ ద్వైపాక్షిక సమావేశం అవుతారు. గత ఏడాది అబుదాబిలో జరిగిన COP 28 సదస్సు సందర్భంగా ఇద్దరు ప్రధానులు చివరిసారిగా కలుసుకున్నారు.

NSD

**AGRICULTURE – FARMERS**

వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిన్న తన మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారులతో 100 రోజుల వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికపై విపులంగా చర్చించారు. ప్రధానమంత్రి సంకల్పం మేరకు పనులు వేగవంతంగా జరిగేలా వ్యవసాయ ఆధారిత పనులపై దృష్టి సారించాలని, రైతు ఆధారిత పనులపై దృష్టి సారించాలని చౌహాన్ అధికారులకు సూచించారు. అలాగే వ్యవసాయ రంగాన్ని పటిష్టపరిచేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశాలు జారీ చేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, ఇతర పరికరాలు సులువుగా లభ్యమయ్యేలా చూడాలని మంత్రి చెప్పారు. ఈ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

(NSD)

**HARYANA-WATER TO DELHI**:

ఢిల్లీకి అవసరమైన మేరకు నీటి సరఫరా చేస్తామని హర్యానా రాష్ట్ర వ్యవసాయ , నీటివనరుల శాఖ సహాయ మంత్రి డాక్టర్ అ భయ్ సింగ్ యాదవ్ చెప్పారు . ఢిల్లీకి దక్కాల్సిన వాటర్ కంటే అధికంగానే నీటిని సరఫరా చేస్తామని ఆయన వెల్లడించారు . నీటి సరఫరా విషయంలో హర్యానా ప్రభుత్వం గతంలో గాని భవిష్యత్తుల కానీ నిర్లక్ష్యంగా వ్యవహరించ దని ఆయన మరో మారు స్పష్టం చేశారు . కాగా లభించిన జలాలను సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఢిల్లీ ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని డాక్టర్ యాదవ్ అన్నారు. తమకు లభించాల్సిన వాటా కంటే అధికంగా నీటిని పొందిన తర్వాత కూడా ఢిల్లీకి మళ్లీ నీటి కొరత ఏర్పడితే దానిని సరి చేసుకోవాల్సిన బాధ్యత ఢిల్లీ ప్రభుత్వాని దేనని అన్నారు. ఢిల్లీలో నీటి పంపిణీ నిర్వహణ ను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

**NSD**

**MAHA-LEGISLATIVE COUNCIL ELECTIONS**:

మహారాష్ట్రలో నాలుగు శాసనమండలి స్థానాలకు జరుగుతున్న ఎన్నికల్లో నామినేషన్

ఉపసంహరణ గడువు ఈరోజుతో ముగుస్తుంది. ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండి కూటమిల మధ్య పోటీ నెలకొంది. మూడు స్థానాల్లో ఎన్డీఏ , ఇండికూటముల మధ్య ప్రధానంగా పోటీ ఉండగా - నాలుగవ స్థానంలో బిజెపి, ఎన్సిపి శివసేన ఉద్దవ్ భాల్ ఠాక్రే, శిక్షక్ భారతి తరఫున అభ్యర్థులు బరిలో ఉన్నారు. ముంబై పట్టబద్రుల నియోజకవర్గంలో శివసేన యుబిటి వైపున అనిల్ పరబ్ పోటీలో ఉండగా, బిజెపి అభ్యర్థిగా కిరణ్ శేలార్ పోటీ చేస్తున్నారు . ముంబై ఉపాధ్యాయుల నియోజకవర్గంలో శివసేన యూ బిటి తరఫున జేఎం అభ్యన్కర్ పోటీ చేస్తుండగా , ఎన్సిపి నుంచి శివాజీ రావు న లవాడే, బిజెపి నుంచి శివనాథ్ ధారాడే , శిక్ష భారతి నుంచి సుభాష్ మూరె పోటీ చేస్తున్నారు . కోకాన్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రమేష్ కిర్ పోటీలో ఉండగా, బీజేపీ వైపున నిరంజన్ దవకారే లు పోటీలో ఉన్నారు.

NSD

**ARUNACHAL PRADESH-PEMA KHANDU**:

అరుణాచల్ ప్రదేశ్ లో బిజెపి శాసనసభ పక్ష నేతగా ఎంపికైన ప్రస్తుత ముఖ్యమంత్రి పేమాఖండు నిన్న సాయంత్రం గవర్నర్, లెఫ్ట్ నెంట్ జనరల్ రిటైర్డ్ పర్నాయక్ ను ఈటర్ నగర్ లోని రాజ్ భవన్ లో కలుసుకొని ప్రభుత్వ ఏర్పాటుకు సంసిద్ధతను ప్రకటించడంతో గవర్నర్ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా పేమాఖండ్ ను ఆహ్వానించారు. నిన్న మధ్యాహ్నం బిజెపి కేంద్ర పరిశీలకులు రవిశంకర్ ప్రసాద్ , జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ ఆధ్వర్యంలో జరిగిన బిజెపి శాసనసభ పక్ష సమావేశంలో పేమా కండు ఏకగ్రీవంగా శాసనసభ పక్ష నేతగా ఎన్నికయ్యారు. ఈరోజు ఈటా నగర్ లోని దోర్జీ ఖాండ్ కన్వేషన్ సెంటర్ లో నూతన ముఖ్యమంత్రిగా పేమాఖండు ప్రమాణ స్వీకారం చేస్తారు . ఈ ఉదయం 11 గంటలకు జరిగే పదవీ ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రివర్గ సభ్యులు కూడా పదవీ ప్రమాణస్వీకారం చేస్తారు . ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా , పార్టీ సీనియర్ నేతలు హోం మంత్రి అమిత్ షా , పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతో ష్ లు హాజరుకానున్నారు.

NSD

**ODISHA-CM OATH**:

ఒడిస్సా బిజెపి తొలి ముఖ్యమంత్రిగా మోహన్ చరణ్ మాజీ భువనేశ్వర్ లో నిన్న సాయంత్రం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో పదవీ ప్రమాణం చేశారు . ఇద్దరు ఉప ముఖ్య మంత్రులుగా కనుక వర్ధన్ దియో, ప్రవతి పరిడా లతో పాటు 13 మంది మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఒడిస్సా గవర్నర్ రఘుభార్ దాస్ ముఖ్యమంత్రి , మంత్రుల చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జెపి నడ్డా , నితిన్ గడ్కరి , జువల్ ఒరమ్ , ధర్మేంద్ర ప్రధాన్, భూపేందర్ యాదవ్ , బిజెపి పాలిత ముఖ్యమంత్రులు, బిజెడి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ , ఇతరులు హాజరయ్యారు.

**ODISHA-CM PM**:

ఒడిస్సా నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మోహన్ చరణ్ మా ఝీకి ప్రధానమంత్రి నరేంద్రమో దీ సామాజిక మాధ్యమ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు . అలాగే ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కనక వర్ధన్ సింగ్ డి యో, ప్రవతి పరిడాల ను కూడా ప్రధానమంత్రి అభినందించారు . ఒడిస్సాలో బిజెపి తొలిసారిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం చారిత్రాత్మక మనీ ఆయన అన్నారు. మహాప్రభు జగన్నాధుని ఆశీస్సులతో కొత్త ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచగలదని ఆశాభావం వ్యక్తం చేశారు . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిన్న సాయంత్రం భువనేశ్వర్ లో జరిగిన పదవీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు.

NSD

**NCB**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈనెల 26వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా మాదక ద్రవ్యాల నియంత్రణ కేంద్రం – **NCB** మత్తు రహిత భారత పక్షోత్సవాలను నిర్వహిస్తుంది. మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

(NSD)

**REV. NT. T20 WORLD CUP CRICKET**

న్యూయార్క్ లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ క్రికెట్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో అమెరికాపై విజయం సాధించింది. ఈ విజయంతో, గ్రూప్ Aలో ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ సూపర్ 8 లో ప్రవేశించింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన అమెరికా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 110 పరుగులు చేసింది. భారత బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ నాలుగు వికెట్లు తీసుకున్నాడు. అమెరికా తరఫున నితీశ్ కుమార్ 23 బంతుల్లో 27 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. 111 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ విరాట్ కోహ్లీ డకౌట్ కాగా, కెప్టెన్ రోహిత్ శర్మ 3 పరుగుల మాత్రమే చేసి అవుటయ్యారు. సూర్య కుమార్ యాదవ్ అర్ధ సెంచరీ, శివమ్ దూబే 31 పరుగులతో అజేయంగా నిలిచి భారత్ విజయంలో కీలకపాత్ర పోషించారు.

NSD

**SHUKLA MP-I 13.06.2024**

**PM KUWAIT FIRE**

Prime Minister Narendra Modi chaired a review meeting on the fire tragedy in Kuwait in which a number of Indian nationals died and many were injured, at his residence in New Delhi yesterday. Prime Minister expressed his sorrow at the incident and extended condolences to the families of the deceased. He wished speedy recovery of those injured. Prime Minister directed that all possible assistance should be extended. He directed Minister of State for External Affairs, Kirti Vardhan Singh to immediately travel to Kuwait to oversee the relief measures and facilitate expeditious repatriation of the mortal remains. Prime Minister announced ex-gratia relief of two lakh rupees to the families of the deceased India nationals from Prime Minister Relief Fund. External Affairs Minister Dr S Jaishankar, Minister of State for External Affairs Kirtivardhan Singh, Principal Secretary to Prime Minister Pramod Kumar Mishra, National Security Advisor Ajit Doval, Foreign Secretary Vinay Kwatra and other senior officials were present in the meeting.

**CB/Suparna/0400**

**SHUKLA MP-I 13.06.2024**

**PM ITALY VISIT**

Prime Minister Narendra Modi will embark on a visit to Apulia, Italy today to participate in the G7 Summit tomorrow. Briefing media in New Delhi, Foreign Secretary Vinay Kwatra said India has been invited as an Outreach Country. This will be the Prime Minister's first overseas travel after assuming office in his third consecutive term. He said the visit will also be an opportunity to engage with other world leaders present at the G7 Summit on issues of importance to India as also to the Global South.
Our correspondent has filed this report:

**(VOICE CAST- ENG SUPARNA/HIN DIPENDRA)**

***The G7 Group was established as a platform for economic and financial cooperation in response to the 1973 energy crisis. It comprises of United States, Canada, Germany, France, Italy, Canada and Britain. This will be India's 11th participation in the G7 Summit and Prime Minister Narendra Modi's fifth consecutive participation in the Summit. The three day G7 Summit is beginning today (13.6.24). The Prime Minister will participate in the Outreach Session tomorrow (14.6.24). At this Session, the focus would be on Artificial Intelligence, Energy, Africa and the Mediterranean. On the sidelines of the Summit, Prime Minister is expected to hold bilateral meetings with the leaders of G7 countries. Mr Modi will hold bilateral meeting with his Italian counterpart Giorgia Meloni. The two Prime Ministers last met during the COP 28 Summit in Abu Dhabi last year. Suparna Saikia, Akashvani News, Delhi***
**CB/Suparna/0345**

**SANJIO::LAXMI EP-I 12.06.2024**
**HARYANA-WATER TO DELHI (Attn. Pradeshik)**

Haryana's Minister of State for Irrigation and Water Resources, Dr Abhay Singh Yadav said that Haryana is giving sufficient quantity of water to Delhi, in fact, more water than its share is being given. The Haryana government has never been negligent in giving water in the past and will never do so in the future, he added. He said that the management and use

of the given water is the responsibility of the Delhi government. Dr Yadav said that from the beginning, efforts have been made to ensure that no chaos spreads in this regard. The Minister of State for Irrigation and Water Resources said that even after getting more water from Haryana, if there is a shortage of water in Delhi, then they should look at their management. Dr Yadav said that there is a need to improve the internal distribution of Delhi's water. If continuous improvement is not made in the infrastructure of electricity and water, then the situation can get worse.

**<>Ashwani Kumar Sharma/Chandigarh/MAIL/1912 hrs.**

**SANJIO::LAXMI EP-I 12.06.2024**

**MAHA-LEGISLATIVE COUNCIL ELECTIONS**

In 3 seats of Maharashtra Legislative Council elections, NDA will fight against INDIA alliance candidates. On 4th seat BJP, NCP, Shivsena Uddhav Balasaheb Thackeray and Shikshak Bharati's Candidates are in fray. Today was the last date for withdrawal of nomination for Biennial elections of 4 seats of Maharashtra Legislative Council. In Mumbai Graduate constituency Shivsena UBT's Anil Parab is fighting against BJP's Kiran Shelar. While in mumbai teacher Constituency Shivsena UBT's J. M. Abhyankar, NCP Shivajirao Nalawade, BJP Supported Shivnath Darade and Subhash More of Shikshak Bharati are contesting. In Kokan Graduate Constituency Congress candidate Ramesh Kir is in fray against BJP's Niranjan Davakhare. In Nashik Teacher Constituency Shivsena's Kishor Darade and Shivsena UBT's Sandeep Gulwe are contesting election.

**<>Jeevan Bhawasar/Mumbai/MAIL/1959 hrs.**

**SANJIO::LAXMI EP-I 12.06.2024**

**ARUNACHAL PRADESH-PEMA KHANDU**

Newly elected BJP Legislature Party leader and current Arunachal Pradesh Chief Minister Pema Khandu met Governor Lt General (Retd) KT Parnaik at Raj Bhavan in Itanagar this evening and staked claim to form the next government in the state. Subsequently, the Governor invited him to form the new government. Earlier in the afternoon, in the BJP Legislature Party meeting, Khandu was unanimously elected as the leader of the party legislature. Central Observers of the BJP, Ravi Shankar Prasad and its national general secretary Tarun Chugh were present in the meeting. The swearing-in ceremony of the new Chief Minister will be held at the Dorjee Khandu Convention Centre in Itanagar tomorrow. The CM and his Council of Ministers will take oath at 11 am in the presence of BJP

national president JP Nadda, senior leader and Union Home Minister Amit Shah and party's national general secretary (organisation) BL Santosh.

**<>Rakesh Doley/Itanagar/MAIL/1952 hrs.**

**SANJIO::LAXMI EP-I 12.06.2024**

**EVE ODISHA-CM OATH**

The first BJP chief minister of Odisha, Mohan Charan Majhi, took oath this evening at a grand swearing-in ceremony held at Bhubaneswar. Two deputy chief ministers, Kanak Vardhan Singh Deo and Pravati Parida, and 13 ministers also took oath along with the chief minister. Odisha Governor Raghubar Das administered oath to Majhi and his council of ministers. Prime Minister Narendra Modi, Union Ministers Amit Shah, JP Nadda, Nitin Gadkari, Jual Oram, Dharmendra Pradhan, Bhupinder Yadav and many chief ministers of BJP ruled states, BJD supremo and former chief minister Naveen Patnaik and many other dignitaries attended the swearing-in ceremony. More from our Odisha correspondent:

**(V/C-Prakash Dash)**

***Senior BJP tribal leader and four-time legislator Mohan Charan Majhi today took oath as Chief Minister of Odisha. Mr Majhi who started his political career as a Sarpanch in 1997 had a long political career of over 27 years in Odisha. The mega oath-taking ceremony took place at 5 this evening at Janata Maidan in Bhubaneswar. BJP leaders Kanak Vardhan Singh Deo and Pravati Parida were also sworn in as deputy chief ministers of Odisha. Suresh Pujari, Rabi Naryan Nayak, Krushna Chadra Patra, Dr Mukesh Mahaling, Prithiviraj Harichandan, Bibhuti Bhusan Jena, Dr Krushna Chandra Mohapatra and Nityanad Gond also took oath as Cabinet ministers in the Mohan Majhi-led government. Other ministers of state who took oath included Ganesh Ram Singh Khuntia, Suryabanshi Suraj, Pradeep Balasamanta, Golulananda Mallick and Sampad Chanra Swain. Prime Minister Narendra Modi, many Union Ministers, several chief ministers of BJP-ruled states, including Uttar Pradesh, Goa, Rajasthan, Madhya Pradesh, Assam, Gujarat, Chhattisgarh and Uttarakhand were present at the swearing in ceremony. Ahead of his swearing-in ceremony, Mr Majhi had said protecting the state's pride would be the top priority of his government. The BJP stormed to power in the recently-concluded Assembly elections, ending 24 years of rule of***

***Naveen Patnaik-led Biju Janata Dal by securing 78 of 147 seats.***
***Prakash Dash, Akashvani News, Bhubaneswar.***
**<>Prakash Dash/Bhubaneswar/MAIL/1957 hrs.**

**SANJIO EP-I 12.06.2024**
**PM - ODISHA**

Prime Minister Narendra Modi has said that today is a historic day in Odisha as BJP is forming its first-ever government in the state. Mr Modi today attended the swearing-in ceremony in Bhubaneswar. In a social media post, Mr Modi congratulated Mohan Charan Majhi on taking oath as Chief Minister and to Kanak Vardhan Singh Deo as well as Pravati Parida on taking oath as Deputy CMs. Prime Minister said, with the blessings of Mahaprabhu Jagannath, he is confident that this team will usher in record development in Odisha and improve the lives of countless people.

**<><>DIPENDRA/1955**

**SUDHIR NP-II 12.06.2024**

**FUR. REV. NT. T20 WORLD CUP CRICKET**

In the ICC Men's T20 World Cup Cricket, India defeated United States by 7 wickets at the Nassau County International Cricket Stadium in New York. With this win, India secured the Super 8 qualification with a game in hand in Group A. Put into bat first, United States scored 110-runs as Arshdeep Singh delivered a beautiful spell to clinch four wickets. Nitish Kumar top-scored for the USA with 27 off 23 balls. Chasing the target of 111, India were off to the worst start with left-arm pacer Saurabh Netravalkar getting rid of Virat Kohli at a golden duck and Rohit on three runs, in successive overs. However, Surya kumar Yadav’s gritty half century and his partnership with Shivam Dube guided India to a hard-fought win.

**SUDHIR/NET/0122 HRS**